# గులాబీ విజయానికి మేము సైతం..

## బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు
## కందాళ గెలుపు కోసం పనిచేస్తామని ప్రకటన

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 3: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, సీపీఎంల నుంచి 35 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి ఖమ్మం కాంతారావు,నర్సయ్య, గుండెబోయినచ సైదులు, పసుపులేటి బజార్, శ్రీను, సీపీఎంకు చెందిన యూత్ నాయకులు కిశోర్‌తోపాటు 35 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపీపీ వజ్జా రమ్య, నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ నంబూరి శాంత, సర్పంచ్ రాయపుడి నవీన్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

కూసుమంచి, నవంబర్ 3: పలు పార్టీల నుంచి ఎమ్మెల్యే కదాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని గోరీలపాడు తండా, బోడియా తండాల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందాళను గోరీలపాడు తండాకు ఆహ్వానించి పార్టీలోకి చేరుతామని ప్రకటించడంతో వారికి గులాబీ కండువాలు కప్పారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం పని చేస్తామని, కొత్తగా పార్టీలో జాయిన్ అయిన వారు ఎమ్మెల్యేకు తెలిపారు.

### బోడియా తండా నుంచి 24 కుటుంబాలు చేరిక

కూసుమంచి మండలం బోడియా తండా నుంచి ఇద్దరు వార్డు సభ్యులతో సహా 24 కుటుంబాలకు చెందిన వారు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తండా వార్డు సభ్యులు భూక్యా రవి, బదావత్ భావుసింగ్, సీపీఎం నాయకులు భూక్యా మచ్చు, టీడీపీ నాయకులు అంగోత్ హనుమ, వెంకన్న తదితరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్ ఉపేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసీఫ్, సర్పంచ్ సరస్వతి పాల్గొన్నారు.

### వాడవాడకు కందాళ యువసేన ర్యాలీ ప్రారంభం

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: 'వాడ వాడకు కందాళ యువసేన' అనే నినాదంతో శుక్రవారం కందాళ యూత్ అసోసియేషన్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో యువసేన ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఆదేశాల మేరకు మేకల ఉదయ్ ఆధ్వర్యంలో యువత మండలంలో ద్విచక్ర వాహనాలతో ప్రచారం చేశారు. మండలంలోని తెల్దారుపల్లి, తల్లంపాడు, పొన్నెకల్, మద్దులపల్లి, వెంకటగిరి, గుదిమళ్ల ఇందిరమ్మకాలనీ, గుర్రాలపాడు గ్రామ ప్రజలను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేకల ఉదయ్ మాట్లాడుతూ.. మండలంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి అపూర్వ ఆదరణ కనబడుతుందన్నారు. ప్రచారంలో కందాళ యూత్ అసోసియేషన్ బాధ్యులు తుపాకుల సాయి, బానోత్ వికాస్, గుడెల్లి అభి, సప్పిడి ప్రభాస్, జల్లి అశోక్, జల్లి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.


కూసుమంచి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

## నేడు ఎమ్మెల్యే కందాళ పర్యటన

కూసుమంచి, నవంబర్ 3: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం నియోజకవర్గ పరిధిలోని తిరుమలాయపాలెం మండలంలోని 8 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు ఇస్లావత్ తండా, 9 గంటలకు దమ్మాయిగూడెం, 10 గంటలకు తెట్టెలపాడు, 11 గంటలకు కేశ్వాపురం, సాయంత్రం 5 గంటలకు తిప్పారెడ్డిగూడెం, 6 గంటలకు అజ్మీరతండా, 7 గంటలకు హైదర్‌సాయిపేట, 8 గంటలకు పడమటితండాల్లో పర్యటించనున్నారు. ఎమ్మెల్యే పర్యటను విజయవంతం చేయాలని ఎంపీపీ బోడా మంగీలాల్, మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, కార్యదర్శి దేవేందర్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు చావా వేణు కోరారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..


బీమా మంజూరు పత్రాలు ఇస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భరత్

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: మున్నేటి వరదల సమయంలో మృతిచెందిన పెంట్ర సతీశ్ కుటుంబానికి మరోసారి బీఆర్ఎస్ అండగా నిలిచింది. అప్పట్లో ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరిగింది. ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు సైతం సదరు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. సతీష్‌కు బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో బీఆర్ఎస్ స్థానిక నాయకులు బీమా కోసం దరఖాస్తు చేశారు. దీంతో శుక్రవారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆదేశాలతో శీలం రవికుమార్ మృతుడి భార్య శ్రుతి హైదరాబాద్ వెళ్లారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోమా భరత్ చేతుల మీదుగా శుక్రవారం శ్రుతికి పార్టీ తరపున రూ.2 లక్షల బీమా మంజూరుకు సంబంధించిన పత్రం అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అధిష్ఠానం అండగా ఉంటుందని నాయకులు భరోసానిచ్చారు. ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు జల్లి ముత్తు, పెంట్రా వెంకన్న, సప్పిడి ప్రసాద్, జల్లి రాంబాబు, శీలం సూర్య తదితలు పాల్గొన్నారు.

## నామినేషన్ ఘట్టానికి పటిష్ట చర్యలు


పరిస్థితిని సమీక్షిస్తున్న ఏసీపీ బస్వారెడ్డి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: ఈ నెల 30న జరుగనున్న ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. మండల రెవెన్యూ కార్యాలయంలో పాలేరు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పాలేరు ఎన్నికల అధికారి, డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ పీవీ రామకృష్ణ నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ యునిట్, హెల్ప్‌డెస్క్‌ను సైతం ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేశారు. రూరల్ ఏసీపీ బస్వారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు భారీ బందోబస్తు చేపట్టారు. రూరల్ సీఐ రాజిరెడ్డి, కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డితో పాటు ఎస్సై వెంకటకృష్ణ బందోబస్తులో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న

తిరుమలాయపాలెం, నవంబర్ 3: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న పిలుపునిచ్చారు. మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో శుక్రవారం సాయంత్రం జరిగిన మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆర్థిక సహకారం అందించిన ప్రతి వ్యక్తిని ఓట్లు అభ్యర్థించాలని కోరారు. మండలంలోని ఇస్లావత్‌తండా, దమ్మాయిగూడెం, తెట్టెలపాడు, కేశ్వాపురం, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట గ్రామాల్లో నేడు జరిగే ఎమ్మెల్యే కందాళ ఎన్నికల ప్రచార సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, అభిషేక్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శరత్ రెడ్డి, వున్నం వెంకటేశ్వర్లు, వేల్పుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రాధాన్యం
### ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ, దీప్తి


ఇంటింటి ప్రచారంలో విజయమ్మ, కూతురు దీప్తి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 3: ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల సంక్షేమం, అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ తెలిపారు. శుక్రవారం ఆమె కూతురు దీప్తితో కలిసి పెద్దతండ పంచాయతీలోని సాయి గణేష్‌నగర్‌లో గడప గడపకూ బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీకి ఎన్నికల ప్రచారానికి వచ్చిన తల్లీ,కూతుళ్లకు కాలనీవాసులు అపూర్వ స్వాగతం పలికారు. ఇప్పటి దాక ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాలు తద్వారా చేకూరిన ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి తెలుసని విజయమ్మ తెలిపారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంన్నారు. నియోజకవర్గంలో ఏ ఇల్లు ఆపద వచ్చినా తలుపుతట్టేది కందాళ ఇంటినే అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని వారు కోరారు.

## పాలేరులో 4,308 ఓటు దరఖాస్తులు

కూసుమంచి, నవంబర్ 3: పాలేరు నియోజకవర్గంలో గత నెల 4 నుంచి 31వరకు కొత్తగా ఓట్ల నమోదు కల్పించిన అవకాశంలో పాలేరు నియోజకర్గంలోని నాలుగు మండలాల్లో 4,308 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం చివరిగా ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని వినయోగించుకోవాలని ప్రచారం చేశారు. అందులో భాగంగా పాలేరులో ఫాం-6(కొత్త ఓటు నమోదు),ఫాం-8 ఓటు( చేర్పులు మార్పులకు దరఖాస్తులు వచ్చాయి. వాటిల్లో కొత్త ఓటరు నమోదుకు 4,308 దరఖాస్తులు, మార్పులు చేర్పులకు 836 దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఈ నెల 10 వరకు పరిశీలించి తదుపరి అనుబంధ ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. ఇప్పటికే పాలేరులో 2,32,606 మంది ఓటర్లు ఉండగా కొత్తగా వచ్చే వాటితో ఓటర్లు మరింత పెరిగే అవకాశం ఉంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.

NT-320324-All




**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

**PLOT FOR SALE**



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.